# బైపీసీ...భవిష్యత్‌కి భరోసా

**తల్లిదండ్రులు, విద్యార్థుల ఆశలు, ఆశయాలకు రూపం.. బైపీసీ! బైపీసీలో చేరిన తమ బిడ్డ ఎంబీబీఎస్ చదవాలని కోరుకోని తల్లిదండ్రులుండరంటే అతిశయోక్తికాదు!! ఎంబీబీఎస్, బీడీఎస్, బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, బీఎన్ వైఎస్, బీయూఎంఎస్ వంటి వైద్య కోర్సులతోపాటు వైటర్నీరీ సైన్సెస్ కోర్సులు, అగ్రికల్చర్, ఫార్మసీ, పారామెడికల్... ఇలా ఎన్నో అవకాశాలు బైపీసీ విద్యార్థుల సొంతం. ఆధునిక ప్రపంచ పోకడలు మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, ఎక్స్‌రే టెక్నాలజీ, రేడియాలజీ, ప్రోస్థటిక్స్, ఆర్థోటిక్స్, డయాలసిస్ వంటి కోర్సులను ముందుకు తెచ్చింది. సంప్రదాయ కంగా ఇంటర్ తర్వాత లైఫ్ సైన్సెస్‌లో... బయాలజీ, బయోకెమిస్ట్రీ, బయోఫిజిక్స్, బయోఇన్ఫర్మేటిక్స్, మైక్రోబయా లజీ, మాలిక్యులర్ బయాలజీ, జెనిటిక్స్, జెనిటిక్ ఇంజనీరింగ్, బాటనీ, జువాలజీలతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసు కొని... పీజీ, పీహెచ్‌డీలతో రీసెర్చ్, టీచింగ్ కెరీర్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు. బాటనీ, జువాలజీలను ఆప్షన్స్‌గా తీసుకొని ఐఏఎస్, ఐపీఎస్‌లకు ఎంపికైనవారెందరో..!! బైపీసీ అంటే.. ఎంబీబీఎస్, అగ్రికల్చరల్ కోర్సులే కాదు.. అత్యున్నత శిఖరాలకు ఎదగడానికి ఇంకా ఎన్నో మార్గాలున్నాయని చెబుతూ... విద్యార్థి భవిష్యత్ కెరీర్ గమనాన్ని ఆవిష్కరించేందుకు సాక్షి చేస్తున్న విస్తృత ప్రయత్నమే ఇది!!**

- **ఎంబీబీఎస్‌లో ప్రవేశం పొందిన తరువాత ప్రతి విద్యార్థి లక్ష్యం... ఎంఎస్/ఎండీ/డీఎం కావాలి.**
- **రేడియాలజీ, ఆర్థోపెడిక్స్, సర్జికల్ అంకా లజీ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, కాస్మొటిక్ సర్జరీ, జనరల్ మెడిసిన్ వంటి వాటికి ప్రస్తుతం డిమాండ్ ఎక్కువగా ఉంది.**
- **అమెరికాలో ప్రతి 1000 మందికి ఒక డాక్టరు ఉంటే.. మన దేశంలో 10,000 జనాభాకు ఒక డాక్టర్ కూడా లేరు. కాబట్టి రాబోయే దశాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా వైద్యనిపుణుల డిమాండ్ అధికమవుతుంది.**

దశాబ్దం క్రితం వరకూ బైపీసీ విద్యార్థులకు అందుబాటులో ఉండే కోర్సులు... ఎంబీబీఎస్, బీడీ ఎస్, బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, బీవీఎస్సీ, అగ్రికల్చరల్ బీఎస్సీ, హోంసైన్స్, నర్సింగ్ కోర్సులు మాత్రమే! నేడు ఎన్నో కొత్త డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్ కోర్సులతో పాటు పీజీలు, పీహెచ్‌డీలు అందుబాటులోకి వచ్చాయి. ఆయా కోర్సులను కింది విధంగా పేర్కొనవచ్చు...

- **డాక్టర్ కోర్సులు:** ఎంబీబీఎస్, బీడీఎస్, బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, బీఎన్‌వైఎస్, బీయూఎంఎస్.
- **వెటర్నరీ సైన్సెస్ కోర్సులు:** బీవీఎస్సీ, డైరీ టెక్నాలజీ, లైవ్‌స్టాక్ మేనేజ్‌మెంట్, పౌల్ట్రీ సైన్సెస్, సెరికల్చర్, పిసికల్చర్, అక్వాకల్చర్.
- అగ్రికల్చర్, హార్టికల్చర్, ఫుడ్ కోర్సులు.
- బీఫార్మసీ, డీ ఫార్మసీ, ఫార్మ్ డీ కోర్సులు.




- **లెఫ్ సైన్సెస్:** బయాలజీ, బయోకెమిస్ట్రీ, బయో ఫిజిక్స్, బయోఇన్ఫర్మాటిక్స్, మైక్రోబయాలజీ,

**జాతీయ స్థాయి టాప్ మెడికల్ కాలేజీలు**

| కాలేజీ | సీట్లు | వెబ్‌సైట్ |
|---|---|---|
| ఏయిమ్స్, న్యూఢిల్లీ | 50 | www.aiims.ac.in |
| ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ కాలేజీ, పుణె | 130 | www.armedforces.nic.in |
| జిప్‌మర్, పుదుచ్చేరి | 75 | www.jipmer.edu |
| బనారస్ హిందూ యూనివర్సిటీ | 88 | www.bhu.ac.in |
| అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ, అలీగఢ్ | 150 | www.amu.ac.in |
| క్రిస్టియన్ మెడికల్ కాలేజీ, వెల్లూరు | 60 | www.cmchvellore.edu |
| మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, సేవాగ్రమ్ | 65 | www.mgims.ac.in |
| మణిపాల్ అకాడెమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(ఎమ్ఏహెచ్ఈ) | 1058 | www.manipal.edu |

**రాష్ట్రంలో మెడికల్ కోర్సులు, సీట్లు**

| కోర్సు | కాలేజీల సంఖ్య | సీట్లు |
|---|---|---|
| ఎంబీబీఎస్ | 33 | 4400 |
| బీడీఎస్ | 21 | 1830 |
| బీఏఎంఎస్ | 7 | 320 |
| బీహెచ్ఎంఎస్ | 5 | 230 |
| యునాని | 2 | 125 |
| ఫిజియోథెరపీ | 38 | 1815 |
| బీఎస్సీ ఎంఎల్‌టీ | 46 | 1905 |
| నేచరోపతి | 2 | 130 |
| నర్సింగ్ | 194 | 9862 |
| న్యూట్రిషన్ | 1 | 2 |

మాలిక్యులర్ బయాలజీ, జెనిటిక్స్, జెనిటిక్ ఇంజనీరింగ్, బాటనీ, జువాలజీ.. వీటిలో డిప్లొమా, డిగ్రీ, పీజీ,

పీహెచ్‌డీ కోర్సులు.

- **పారా మెడికల్ కోర్సులు:** ఫిజియోథెరపీ, నర్సింగ్, ఆక్యుపేషనల్ థెరపీ, ఆడియాలజీ అండ్ స్పీచ్ థెరపీ, హాస్పిటల్ మేనేజ్‌మెంట్, క్యాటరింగ్ అండ్ హోటల్‌మేనేజ్‌మెంట్, ఆప్టోమెట్రీలలో డిప్లొమా, డిగ్రీ, పీజీ కోర్సులు.
- **డిప్లొమా/సర్టిఫికెట్ కోర్సులు:** మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, ఎక్స్-రే టెక్నాలజీ, రేడియాలజీ, ప్రోస్తటిక్స్, ఆర్థోటిక్స్, క్లినికల్ చైల్డ్ డవలప్‌మెంట్, డెంటల్ మెకానిక్స్, డెంటల్ హై జీన్, డార్క్ రూం అసిస్టెంట్, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ టెక్నీషియన్.

**డాక్టర్ కోర్సులు:** డాక్టర్ కోర్సుల్లో అత్యంత క్రేజీ కోర్సు.. ఎంబీబీఎస్. ఇంటర్ బైపీసీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రవేశ పరీక్షల ద్వారా ఆయా కళాశాలల్లో ప్రవేశం లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 33 మెడికల్ కళాశాలలుండగా.. ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య.. 4400. మన దేశంలో గుర్తింపు పొందిన 450 వైద్య విద్యా కళాశాలల్లో 30,000 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో ప్రతిష్టాత్మక ఏఐఐఎంఎస్, జిప్‌మర్, ఏఎఫ్‌ఎంసీ, బీహెచ్‌యూ వంటి ప్రవేశ పరీక్షల ద్వారా అందుబాటులోకి వచ్చేవి సుమారు 325. వీటికి పోటీ ఎక్కువ. ప్రైవాటితోపాటు సీఎంసీ, మణిపాల్; పీఐఎంఈఆర్, చండీగఢ్‌లలో పీజీ, డీఎం, డీసీహెచ్ కోర్సులు పూర్తి చేసిన వారికి డిమాండ్‌తోపాటు వేతనాలు కూడా బాగా ఎక్కువే. ఎంసీఐ అంచనా ప్రకారం- మన దేశంలో ప్రతిఏటా సుమారు 22,000 మంది ఎంబీబీఎస్ పట్టాలు పుచ్చుకుంటే.. వారికి అందుబాటులో ఉన్న పీజీ, పీజీ డిప్లొమా కోర్సుల సీట్లు సుమారు 13,000.

**డెంటిస్ట్రీ:** ఎంబీబీఎస్ తర్వాత ప్రాధాన్యత గల వైద్య విద్యా కోర్సులు.. డెంటల్‌లు.

**కోర్సు** కాల వ్యవధి నాలుగున్నరేళ్లు. ఏడాదిపాటు ఇంటర్న్‌షిప్ ఉంటుంది. మన దేశంలో డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేట్ డెంటల్ కళాశాలలు 290. వాటిలో ఉన్న సీట్లు మొత్తం 23,690. అదే విధంగా మన రాష్ట్రంలో మొత్తం 21 డెంటల్ కాలేజీలుంటే... సీట్ల సంఖ్య 1830. దంతవ్యాధుల నుంచి సంరక్షణ, దంతాల ఎగుడుదిగుడుల సర్దుబాటు, కృత్రిమ దంతాలు వంటి వాటి పట్ల అవగాహన పెరగడంతో డెంటల్ కోర్సుల పట్ల ఆదరణ పెరుగుతోంది. దాంతో దేశ విదేశాల్లో ఉన్నత అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి.

**వెటర్నరీ సైన్సెస్ అండ్ యానిమల్ హజ్‌బెండరీ:**

మన రాష్ట్రంలో బీవీఎస్‌సీ, బీఎస్సీ డెయిరీ టెక్నాలజీ, బీఎఫ్ఎస్, బీఎస్సీ న్యూట్రిషన్ కోర్సులు శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, తిరుపతి అనుబంధ కళాశాలల్లో ఆఫర్ చేస్తున్నారు. ఇవన్నీ ప్రభుత్వ పరమైనవే. వీటిలో సీట్లను ఎంసెట్ ర్యాంకుల ఆధారంగా భర్తీ చేస్తారు. బీవీఎస్‌సీ.. 5 ఏళ్ల కోర్సు, మొత్తం సీట్లు 200. కోర్సు పూర్తిచేసిన వెంటనే వెటర్నరీ డాక్టర్ ఉద్యోగం ఖాయం. పీజీ కోర్సుల్లో ఎంవీఎస్‌సీ ఇన్ లైవ్‌స్టాక్ ప్రొడక్ట్స్, వెటర్నరీ ఫిజియాలజీ ముఖ్యమైన కోర్సులు.

**బీఎస్సీ-డెయిరీ టెక్నాలజీ:**

మన రాష్ట్రంలో కామారెడ్డిలోని ప్రభుత్వ కళాశాలలో 50 సీట్లున్నాయి. హర్యానా, కర్నల్‌లోని నేషనల్ డెయిరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించే ప్రవేశ పరీక్ష ద్వారా అడ్మిషన్స్ కల్పిస్తారు. బీఎస్సీ, ఎంఎస్సీ డెయిరీ టెక్నాలజీ పూర్తి చేసిన వారికి నెలకు రూ.20 నుంచి రూ.50వేల వరకు జీతభత్యాలు వస్తాయి. బీఎస్సీ న్యూట్రిషన్ చదివి ఎంఎస్సీ న్యూట్రిషన్ చేసి కార్పొరేట్ హాస్పిటల్స్‌లో, హోటల్స్‌లో డైటీషియన్స్‌గా ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు. నెలకు రూ.10,000 నుంచి రూ.50,000 వరకు జీతభత్యాలు లభిస్తాయి.

**బీఎస్సీ ఫిషరీసైన్స్:** మన రాష్ట్రంలో నెల్లూరు సమీపంలోని ముత్తుకూరులో ఈ కోర్సు ఉంది. పిసికల్చర్‌లో ఉపాధికి కొరత లేదు. ఎంఎస్సీ ఫిషరీ సైన్స్ పూర్తి చేసినవారు యూనివర్సిటీలలో అసోసియేట్ ప్రొఫెసర్స్, ఫిషరీ డిపార్ట్‌మెంట్‌లో ప్రభుత్వ ఉగ్యోగాలు పొందవచ్చు.

**బీఎస్సీ అగ్రికల్చర్, హార్టీకల్చర్, బీటెక్ ఫుడ్‌సైన్స్, బీఎస్సీ హోంసైన్స్:**

మన రాష్ట్రంలో ఈ కోర్సులన్నింటికీ కలిపి దాదాపు 710 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో ఎంసెట్ ర్యాంకు ఆధారంగా ఎన్‌జీ రంగా యూనివర్సిటీ అడ్మిషన్‌లు కల్పిస్తుంది. ఇవి నాలుగేళ్ల కోర్సులు. అగ్రికల్చర్‌లో ఎం ఎస్సీ, పీహెచ్‌డీ పూర్తి చేసినవారికి ప్రయివేట్ విత్తనాభి వృద్ధి సంస్థల్లో, కార్పొరేట్ సంస్థల్లో, బ్యాంకుల్లో ఉద్యో గాలు లభిస్తున్నాయి. రూ.50,000 నుంచి రూ.లక్ష వరకు జీతభత్యాలుంటాయి.

## లైఫ్‌సైన్సెస్

**బయోటెక్:** బైపీసీ విద్యార్థులు గణితంలో బ్రిడ్జ్ కోర్సు ఉత్తీర్ణులైతే... మన రాష్ట్రంలో బయోటెక్ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులు. ఇవి దాదాపు ప్రయివేట్ కళాశాలల్లోనే ఉన్నాయి. ఆంధ్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో అతిస్వల్ప సంఖ్యలో సీట్లు ఉన్నాయి. ఢిల్లీలోని జేఎన్‌యూలో, మధురై యూనివర్సిటీల్లో ఎంఎస్సీ బయోటెక్ పూర్తి చేసిన వారికి మంచి డిమాండ్ ఉంది. పీహెచ్‌డీ చేసి, పరిశోధనలు చేసి కొత్త ఔషధాలను మార్కెట్‌లో ప్రవేశపెడితే ఇక తిరుగే ఉండదు.

**బయోఇన్ఫర్మాటిక్స్:** ఇందులో సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులు, అడ్వాన్స్ డిప్లొమా కోర్సులు, డిగ్రీ, పీజీ కోర్సులు ఉన్నాయి. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి నైపుణ్యం, అనుభవాన్ని బట్టి నెలకు రూ.10,000 నుంచి రూ.50,000 వరకు జీతం లభిస్తుంది.

**మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీలలో పీజీ కోర్సులు:** ఈ కోర్సులు చేసినవారు డయాగ్నోస్టిక్ సెంటర్స్ నడుపుకోవచ్చు. ఫార్మా కంపెనీల్లో మంచి ఉద్యోగాలు లభిస్తాయి.

**నానోటెక్నాలజీ:** నానో టెక్నాలజీ.. మెడిసిన్, ఎలక్ట్రానిక్స్ శక్తి ఉత్పాదన, రోబోటిక్స్‌లో ఉపయోగపడుతుంది. నానోటెక్నాలజీలో డిగ్రీ, పీజీ కోర్సులు గల కేంద్రాలు ఎంజైమ్ బయోసైన్సెస్, బెంగళూరు, ఏఐఎన్‌టీ నోయిడా, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, జీవీకే బయోకాంప్లెక్స్ హైదరాబాద్, బిట్స్‌పిలానీ.

**లెక్చరర్స్‌గా:** బాటనీ, జువాలజీ, జెనెటిక్స్‌లలో పీజీ పూర్తయ్యాక పీహెచ్‌డీ చేసి యూనివర్శిటీలలో, పీజీ

కళాశాలలో లెక్చరర్స్, రీడర్స్‌గా, ప్రొఫెసర్స్‌గా ఎదగొచ్చు. వీరికి వేతనాలు రూ.15,000 నుంచి రూ. 1,00,000 వరకు ఉన్నాయి.

**సివిల్ సర్వీసెస్:** డిగ్రీ తర్వాత బాటనీ/జువాలజీ/మైక్రోబయాలజీలను ఆప్షన్లుగా ఎంచుకొని సివిల్ సర్వీ స్‌లో, ఐఎఫ్ఎస్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారెందరో.

## బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, బీఎన్‌వైఎస్:

వీటిలో పీజీ కోర్సులు పూర్తి చేసినవారికి ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోంది. కారణం.. అల్లోపతి లో చికిత్స దొరకని అనేక నాడీ, కండర సంబంధ దీర్ఘవ్యాధులు ఆయుర్వేదిక్, హోమియో వైద్య విధానాల ద్వారా తక్కువ ఖర్చుతో నయమవుతున్నాయి. ల్యూకోడర్మ (బొల్లి) హోమియో యునాని వైద్య విధానా ల్లో సూచించిన నిబంధనలను పాటిస్తూ...చికిత్స కొనసాగిస్తే వ్యాధి పూర్తిగా తగ్గిపోయిన కేసులు ఎన్నో ఉన్నాయి. ఇటీవల అమెరికా, కెనడాల్లో ఈ వైద్య విధానాల పట్ల ఆదరణ పెరగడంతో అక్కడ ఈ డాక్టర్స్‌కి ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. మన రాష్ట్రంలో ఎంబీబీఎస్‌తో సమానంగా వీరిని కూడా గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య కేంద్రాలలో, జిల్లా హాస్పిటల్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం పీహెచ్‌సీల ఆరోగ్యాధి కారులుగా ఉద్యోగాలు ఇస్తోంది. ఈ కోర్సులల్లో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో దాదాపు 610 సీట్లు ఉన్నాయి. వీటిలో ఎంసెట్ ర్యాంకు ఆధారంగా ఆడ్మిషన్ కల్పిస్తారు.

**బీయూఎంఎస్ :** ఈ కోర్సులోకి 'బీయూఎంసీఈటీ' ద్వారా ర్యాంకును బట్టి ప్రవేశం కల్పిస్తారు.